# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 28 మార్చి 2024 : పేజీలు 8


కదిలి వచ్చిన అధికార గణంతో....

## కింగ్ కోటి ప్రజా వైద్యశాల మురుగుకు మోక్షం



- రెండు డివిజన్ల సరిహద్దుల్లో తిష్ట వేసిన మురుగు సమస్య
- అధికారుల సమన్వయ లోపంతో జీవనదిలా పారుతున్న మురుగునీరు
- రెండు నెలలుగా జిహెచ్ఎంసి చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్.
- అసెంబ్లీలో చర్చకు వచ్చిన తీరని మురుగు సమస్య.
- ట్రాఫిక్ సమస్య పేరిట జలమండలికి సహకరించని ట్రాఫిక్ సిబ్బంది.
- పట్టు వదలని విక్రమార్కుడిలా కార్పొరేటర్లను, ప్రభుత్వ అధికారులను కదిలించిన సూపరింటెండెంట్.
- కార్పొరేటర్ల విజ్ఞప్తితో కదిలి వచ్చిన ట్రాఫిక్ ఏసిపి
- సమన్వయంతో పనిచేసి సమస్యను పరిష్కరిస్తామన్న ఇరు శాఖల అధికారులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత కొన్ని నెలలుగా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట తిష్ట వేసిన మురుగు నీటి సమస్య ,పరిష్కరించలేని సమస్యగా మారిపోయింది. హిమాయత్ నగర్ ,గన్ ఫౌండ్రీ డివిజన్ల సరిహద్దులో ఉండటంతో అధికారుల మధ్య సమన్వయ లోపం, సమస్యకు పీఠముడిలా మారింది. హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ సమస్య పరిష్కారానికై జిహెచ్ఎంసి కార్యాలయం చుట్టూ వినతి పత్రాలు పట్టుకొని అధికారులతో మొరపెట్టుకుంటున్నాడు. జిల్లాలో పేరుపొందిన హాస్పటల్ కావడంతో, పలు ప్రాంతాల నుంచి రోగులు తరలి వస్తుంటారు. ఇందులో గర్భిణీ స్త్రీలు, వికలాంగులు, వృాఎద్దులు, చిన్నారులు వివిధ రోగాలతో వస్తుంటారు. దేశంలోనే ఎయిమ్స్ వారు నిర్వహించిన అన్ని పోటీల్లో నిలిచి, ప్రముఖ హాస్పిటల్ లో ఒకటిగా పేరుపొందింది. అయినా హాస్పటల్ ముందు, మురుగు సమస్య తీరని సమస్యగా మారడంతో ఆసుపత్రి వైద్యులు నిత్య వేదనలకు గురవుతున్నారు. మంగళవారం ఎట్టకేలకు రెండు డివిజన్ల కార్పొరేటర్లు గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బిశ్వ ల విజ్ఞప్తి మేరకు , ట్రాఫిక్ ఏసిపి సంపత్ కుమార్, జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి లు ప్రజాస్పత్రిని సందర్శించి , సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా చూశారు. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే దానం నాగేందర్ కొత్త డ్రైనేజీ లైనుకు మిగతా 2లో

ఎల్బీనగర్‌లో ఎంపీ ఎలక్షన్‌ల వేళ

# బీఆర్ఎస్‌కి ఝలక్

- మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి కాంగ్రెస్‌లోకి జంప్
- అదే దారిలో సీనియర్ నాయకులు కార్యకర్తలు పయనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: గత ప్రభుత్వాలు నేర్పిన పాఠాలనే నేడు ప్రజా ప్రతినిధులు ఆచరిస్తున్నారు. పార్టీ ఏదైనా అధికారంలో ఉన్న పార్టీ వైపే మొగ్గు చూపటం నేటి రాజకీయాలలో ట్రెండ్ గా మారింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ సమక్షంలో బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి బీ ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారిని మధుయాష్కి గౌడ్ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండవాలను కప్పారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ వందరోజుల కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీల వాగ్దానాన్ని నెరవేర్చి ప్రజల మన్నులను పొందిందన్నారు. రాజరిక పాలనలో అవస్థలు పడ్డ మిగతా 2లో

## నిజాం కళాశాల గ్రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటు



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఇతర పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన ఏలక్షన్ డ్యూటీలో ఉన్న ఉద్యోగులకోసం నిజాం కళాశాల గ్రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను మే,7,8,9,10వ తేదిలో ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఏన్నికల్లో ఏన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకుగా బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల గ్రౌండ్‌లో మిగతా 2లో

ఏడేండ్లు ఏం చేశామో గడపగడపకు తెలిపేందుకే

## ప్రజా ఆశీర్వాద యాత్ర

- దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం - అభివృద్ధి,సంక్షేమం బీజేపీతోనే సాధ్యం - బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



వివరాలు 7లో

## కదిలి వచ్చిన అధికార గణంతో....

# కింగ్ కోటి ప్రజా వైద్యశాల మురుగుకు మోక్షం

**మొదటి పేజి తరువాయి :**నిధులు మంజూరు చేశాడని రామన్ గౌడ్ వారికి వివరించారు. అయినప్పటికీ జిహెచ్ఎంసి, ట్రాఫిక్ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా గత కొన్ని నెలలుగా వాయిదా పడుతూ వస్తుందని వివరించారు. నగరంలో ఎన్నో ప్రధాన రోడ్లపైనే ట్రాఫిక్ సమస్య లేకుండా, డ్రైనేజీ నూతన లైనులు వేస్తుంటే, ఇక్కడ మాత్రం ట్రాఫిక్ సమస్య పేరిట డ్రైనేజ్ నూతన లైను ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని ఇరువురు నేతలు రామన్ గౌడ్, భీశ్వ ఓం ప్రకాష్లు చెప్పారు. దీంతో స్పందించిన ట్రాఫిక్ ఏసిబి ,పరిశుభ్రతకు మారుపేరుగా ఉండాల్సిన ఆసుపత్రి ఎదటే, మురుగునీరు నిల్వ ఉంటే అధికారులుగా మనం వైఫల్యం చెందినట్లేనని ఆవేదన చెందారు. వెంటనే డ్రైనేజ్ నూతన లైను పనులను ప్రారంభించాలని, ట్రాఫిక్ సమస్య రాకుండా తాము చూసుకుంటామని జిహెచ్ఎంసి అధికారులకు చెప్పారు. దీంతో ఆసుపత్రి ఎదుట నూతన పనులను ఈరోజు నుంచి ప్రారంభిస్తున్నట్లుగా జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి ఆసుపత్రి సూపరిండెంట్ కు హామీ ఇచ్చారు. కదిలి వచ్చిన కార్పొరేటర్లు, జలమండలి అధికారులు, పోలీస్ అధికారులు తమ మధ్య సమన్వయం ఉండాలని, మురుగునీటి సమస్యకు సత్వరమే పరిష్కారం చూపాలని పరస్పరం అంగీకారానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, డాక్టర్ మల్లికార్జున్, నాయకులు మహేష్, మన్సూర్ , సోహెల్ ,సబీర్, అఖిల్, అభిషేక్ ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఎంపీ ఎలక్షన్‌ల వేళ బీఆర్ఎస్‌కి ఝలక్

**మొదటి పేజి తరువాయి :**తెలంగాణ ప్రజలకు నేడు కాంగ్రెస్ పాలనతో విముక్తి లభించిందని పేర్కొ న్నారు. రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగుతుందని అన్నారు. ఎల్బీనగర్లో ఎన్నికల ముందు వాతావరణానికి నేటి వాతావరణం లో చాలా మార్పు వచ్చిందన్నారు. నాడు తెలుసు కున్న తప్పును రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో సరిదిద్దుకోవాలనే తలంపుతో నేడు ఎల్బీనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ వైపు చూస్తు న్నారని అన్నారు. మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సుస్థిర పాలన అందించా లంటే అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. నూరు రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితునై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నారు. అధికారం ఉన్న లేకున్నా నన్ను నమ్ముకున్న నా నియోజకవర్గ ప్రజలకు ఒకే రీతిలో సేవలందిస్తు న్నానని , ఇకముందు మెరుగైన సేవలను నా నియోజకవర్గ ప్రజలకు అందించాలని తలంపుతో నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో శ్రీపాల్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ రెడ్డి, అనసూయ గౌడ్, సుర్వి పెంటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం కళాశాల గ్రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటు

**మొదటి పేజి తరువాయి :**

డ్యూటీలో ఉన్న ఉద్యోగులకోసం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం నిజాం కళాశాల గ్రౌండ్‌ను ఆయన సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్‌తోకల్సి పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్లను ఇచ్చేందుకు నిజాం కళాశాల గ్రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను మే,7,8,9,10వ తేదిల్లో,మే,11,12వ తేదిల్లో రిసెప్షన్ సెంటర్లో,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో,ప్రత్యేకంగా సెంటర్లను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు హేమంత్ కేశశ్ పాటిల్, జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి, ఆర్డీవో కె. మహిపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, నాంపల్లి మండల తహసిల్దార్ ప్రేమ్‌కుమార్,కలెక్టరేట్ సి. సెక్షన్ సూపరిం టెండెంట్ ఎస్. రాములు,పోలీస్,రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మొఘల్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని అంగన్‌వాడి కేంద్రానికి అప్పగించిన ఆసిఫ్‌నగర్ మండల సిబ్బంది

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆసిఫ్‌నగర్ మండల పరిధి గుడిమల్కాపూర్ గ్రామం కార్వాన్ మొఘల్ కా నాలా (మొఘల్‌నగర్)లోగల టి.ఎస్. నెం.25,బ్లాక్-ఎఫ్.,వార్డు నెం.19 పరిధిలోగల 50నుంచి 60 గజాలలోపుగల ప్రభుత్వ స్థలాన్ని ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి కబ్జాదారులనుంచి కాపాడి,ఆ స్థలంలో ప్రత్యేకంగా ప్రభుత్వ స్థలం బోర్డును ఏర్పాటు చేశారు. అంతేగాక,ఇట్టి స్థలాన్ని స్థానికంగానున్న కొందరు వ్యక్తులు కాజేసేందుకు పునాది రాళ్లు పాతుతుండగా, సమాచారం అందుకున్న మండల అధికార,సిబ్బందికి అక్కడికివెళ్ళి, ఆ స్థలంలో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు. అంతేగాక, ఇట్టి స్థలాన్ని అంగన్‌వాడి కేంద్రంను నిర్మించేందుకు ఐ.సి.డి.ఎస్.గోల్కొండ ప్రాజెక్టు సి.డి.పి.ఓ. రేణుకాకు స్థలాన్ని అప్పగించారు. ముందు జాగ్రత్త చర్యగా సి.డి.పి.ఓ. రేణుకా, ఈ స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తుండగా, ముందు జాగ్రత్త చర్యగా సి.డి.పి.ఓ. లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మొత్తానికి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించడంలో,స్థానిక మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తనవంతు కీలక పాత్రను పోషించినందుకు,ఇట్టి స్థలాన్ని అంగన్‌వాడి కేంద్రానికి కేటాయించినందుకు స్థానిక ప్రజలు ఆమెకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## సునీత మహేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : అల్లా పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా పని చేస్తాము అని తెలపారు. ఈ క్యార్యక్రంమంలో తెలంగాణ ఉద్యమకారుడు నయీమ్ ఉద్దీన్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పఠాన్ బర్కత్. పండిట్ నెహ్రూ నగర్ నాయకులు ఫరీద్, కాంగ్రెస్ నాయకులు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాస సమాజ సేవా ట్రస్ట్ సేవలు ఎంతో గొప్పవి : ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: పేద ప్రజల కోసం శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలు ఎంతో గొప్పవని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం ఏప్రిల్ 10 వ తేదీ నుండి సనత్ నగర్ డివిజన్‌లోని గూడ పార్క్ వద్ద ఉచిత భోజన పంపిణీ కార్యక్రమం, చలివేంద్రం ప్రారంభోత్సవానికి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత భోజన కార్యక్రమం చేపట్టి సుమారు రెండు నెలల పాటు అనేకమంది ఆకలి తీరుస్తున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యే తలసానిని కలిసిన వారిలో మేనేజింగ్ ట్రస్టీ డి. పార్థసారధి, ట్రస్ట్ సభ్యులు, సీనియర్ సిటీజన్స్ కృష్ణారెడ్డి, కృష్ణ దేవ్ గౌడ్, అరవింద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి

# గురికావొద్దు

### లోకసభ ఎన్నికల్లో సత్తాచాటుదాం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



హైదరాబాద్,మేజర్‌న్యూస్ : అన్ని రకాల భావజాలాలతో తెలంగాణ ఆకాంక్షల పరిరక్షణే పరమావధిగా పనిచేసే శక్తియుక్తులున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుందామని, పార్టీదే భవిష్యత్తు పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురికావొద్దు అని లోకసభ ఎన్నికల్లో సత్తాచాటుదామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ భవన్లో జరిగిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలపై కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. జాతీయ పార్టీల కంటే ముందుగా తెలంగాణలోని అన్ని స్థానాలలో అభ్యర్థులను ప్రకటించిన సత్తా ఉన్న పార్టీ బిఆర్ఎస్, సత్తా ఉన్న నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు అభ్యర్థులు దొరకకపోతే కాళ్లు మొక్కి మరీ పోటీ చేయమని చెప్పి బ్రతిమిలా డుతున్నారని అన్నారు. కార్యకర్తను అభిమానిం చే నాయకుడు, అందరిని కలుపుకొనిపోతూ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉత్సాహంగా దూసుకుపోతున్న అభ్యర్థి లక్ష్మారెడ్డి అని, అందరం కలిసికట్టుగా ఇంటింటికి తిరిగి పనిచేసి భారీ మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మనకు సమయం ఉంది కనుక ప్రణాళికా బద్ధంగా పనిచేస్తూ జాతీయ పార్టీల మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



హైదరాబాద్,మేజర్‌న్యూస్ : మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం బంజారాహిల్స్ తెలంగాణ భవన్ లో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజికవర్గం ఎన్నికల సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమ కారులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

## - గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి చిగురుపాటి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు పెద్దలు, అటు వంటి ఆరోగ్యాన్ని కాపాడు కోవడంలో జాగ్రత్తగా ఉండాలని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి చిగురుపాటి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఒక ప్రకటన విడుదల్ చేశారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యక్తిగతమైనది కాదన్నారు. ఆరోగ్యంగా ఉండటం ద్వారా ప్రపంచ వృద్ధిలో భాగం అవుతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో గ్రాన్యూల్స్ నిబద్ధతకు తిరుగులేదన్నారు. మంచి ఆరోగ్యం ఒక ప్రత్యేక హక్కు కంటే ఎక్కువ అన్నారు. అది ప్రాథమిక హక్కు అన్నారు. అవసరమైన కమ్యూనిటీలకు సహాయం చేయడానికి గ్రాన్యూల్స్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఫార్మా పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న గ్రాన్యూల్స్ ఇండియా ఔషధాలను సరసమైన ధరలలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం పని చేస్తుందన్నారు. ఆరోగ్య సంరక్షణలో పురోగతి అనేది సహకారం, ఆవిష్కరణలు, స్థిరమైన అభ్యాసాలు, ప్రజల జీవితాలను మెరుగుపరచాలనే నిజమైన కోరిక నుంచి ఉత్పన్నమవుతుందని తెలిపారు. అందువల్ల స్థానిక, ప్రపంచ స్థాయి సమాజ శ్రేయస్సును ప్రోత్సహించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నామని పేర్కొన్నారు.

## అవార్డు గెలుచుకున్న బ్రోకరేజీ సంస్థ విటి మార్కెట్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్: సౌత్ ఆసియాలో ఫైనాన్షియల్ మార్కెట్ లో ప్రస్తుతం గొప్ప వృద్ధి ఉన్నందున, డైనమిక్స్ మారుతున్నందున ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్న కారణంగా, ఇక్కడ ఉండేవారిలో ట్రేడింగ్ ఎంచుకునే ప్రజలు కూడా పెరుగుతున్నారు. ఈ విషయం చాలా మంది బ్రోకర్ల ఆసక్తిని ఆకర్షించింది, కానీ ట్రేడింగ్ చేద్దామనుకునే వారికి స్నేహపూర్వక ట్రేడింగ్ ప్లాట్ఫామ్ మరియు మొబైల్ అప్లికేషన్తో పాటు వారి ప్రయాణంలో ట్రేడింగ్ లో స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి ట్రేడింగ్ సాధనాలు మరియు ఆలోచనలను అందించగల నమ్మదగిన బ్రోకరేజ్ సంస్థను కనుగొనడం చాలా ముఖ్యం. గ్లోబల్, మల్టీ అసెట్ బ్రోకరేజీ సంస్థ అయిన విటి మార్కెట్స్ ఇటీవల తన వినియోగదారుని స్నేహపూర్వక ప్లాట్ఫామ్ మరియు మొబైల్ అప్లికేషన్ ని సౌత్ ఆసియా మార్కెట్లో ప్రవేశపెట్టింది, ఇది కొత్తవారికి ట్రేడింగ్ సులభం చేసేలా ఉంది మరియు అనుభవం ఉన్నవారికి మరింత సహాయపడుతుంది. ట్రేడర్లందరి అవసరాలను తీర్చడానికి నమ్మకమైన, సులభంగా ఉపయోగించగల ప్లాట్ఫామ్ ఏర్పాటు చేసి, రియల్ టైమ్ మార్కెట్ డేటా, చార్టింగ్ టూల్స్, సమాచారం అందించడం, తద్వారా ట్రేడర్లు తక్షణమే స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడటమే కంపెనీ లక్ష్యం. విటి మార్కెట్స్ తన వినియోగదారులకు వెయ్యికి పైగా ఆర్థిక సాధనాలను అందుబాటులో ఉంచింది, ఇది కమోడిటీలు, బంగారం, ఈటిఎఫ్ లతో సహా దాదాపు ప్రతి అసెట్ తరగతిని ట్రేడ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. కంపెనీ తన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడానికి ట్రేడింగ్ వ్యూతో ఒప్పందం కుదుర్చుకుంది, కీలకమైన ట్రేడింగ్ నిర్ణయాలు తీసుకునేటప్పుడు ట్రేడర్లకు ఉత్తమ సమాచార వనరులు అందుబాటులో ఉండేలా చూస్తుంది. సమగ్ర మార్కెట్ పరిశోధన సమాచారం, అధునాతన ఫైనాన్షియల్ విజువలైజేషన్ టూల్స్, మల్టిపుల్ చార్ట్ రకాలు మరియు లైవ్ మార్కెట్ అప్డేట్లతో సహా ట్రేడర్ల కోసం అనేక నిపుణుల సాధనాలను అందించి వారి వినియోగదారులు మెరుగైన నిర్ణయం తీసుకోవడం కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది, తద్వారా ట్రేడింగ్ ప్రక్రియ మరింత సులభం అవుతుంది. విటి మార్కెట్స్ తన ట్రేడర్లకు ఎంచుకోవడానికి వివిధ రకాల ప్లాట్ఫామ్ లను అందిస్తుంది, వీటిలో ప్రసిద్ధ మెటాట్రేడర్ 4 మరియు 5 ప్లాట్ఫామ్లు, అలాగే వెబ్ట్రేడర్, వెబ్ట్రేడర్ + మరియు విటి మార్కెట్స్ యాప్ ఉన్నాయి. సౌత్ ఆసియా మార్కెట్లోకి వీటీ మార్కెట్స్ ప్రవేశించడంపై కంపెనీ హెడ్ ఆఫ్ అఫిలియేట్స్ లుడోవిక్ మోంక్లా మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన వారికి-స్నేహపూర్వకంగా ఉంటూ, అనుభవం ఉన్న వినియోగదారులకు కూడా అనుకూలంగా ఉంటూ మరియు ఉపయోగపడే సమాచారం అందించే దృష్టితో, విటి మార్కెట్స్ సౌత్ ఆసియాలోని ఔత్సాహిక ట్రేడర్లకు అత్యంత విలువైన సేవలను అందించబోతుంది ఇటీవల, విటి మార్కెట్స్ మసెరాటి ఎంఎస్ జి రేసింగ్ తో బహుళ సంవత్సరాల భాగస్వామ్యాన్ని ప్రకటించింది, ఇది ప్రస్తుతం కొనసాగుతున్న ఎఫ్ ఐఎ ఫార్ములా ఇ ప్రపంచ ఛాంపియన్ షిప్ యొక్క సీజన్ 10 తో ప్రారంభమవుతుంది. మల్టీ అసెట్ బ్రోకరేజీ రంగంలో ఈ తరహా ప్రారంభ సహకారాల్లో ఇది ఒకటి మరియు క్రీడా భాగస్వామ్యంలోకి విటి మార్కెట్స్ యొక్క మొదటి వెంచర్. అత్యుత్తమ సేవలను అందించడంపై నిరంతరం దృష్టి సారించిన విటి మార్కెట్స్ ఇటీవల ఇండిపెండెంట్ ఎక్స్ టర్నల్ డిస్ప్యూట్ రిసోల్యూషన్ (ఈడిఆర్) ఫోరమ్ అయిన ఫైనాన్షియల్ కమిషన్ యొక్క ఆమోదించిన బ్రోకర్ సభ్యత్వం పొందింది, తద్వారా కమిషన్ యొక్క పరిహార నిధి ద్వారా రక్షణతో సహా మెరుగైన సేవ అందించడంలో నిబద్ధతను చూపుతుంది.

# కమ్యూనిజం వ్యతిరేకులు సైతం ధర్మ భిక్షంకు సలాం చేసేవారు

## స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ కమ్యూనిస్టు, గీత పనివారల ఉద్యమ నిర్మాత, మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతి సభ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాజకీయ పార్టీలలో, సమాజంలో అన్ని స్థాయిలో సామాజిక న్యాయం ఉండాలని బొమ్మగాని ధర్మభిక్షం బలంగా అభిప్రాయపడేవారని సిపిఐ జాతీయ కార్యదర్శి , మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. ఎవకి ఆపద వచ్చినా, ధర్మభిక్షం వద్దకు వెళ్లేవారని , ఆయన పరిష్కారం చూపేవారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలను వ్యతిరేకించేవారు కూడా ధర్మభిక్షం మాటను గౌరవించేవారన్నారు. హిమాయత్ నగర్ మగ్దూం భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ కమ్యూనిస్టు, గీత పనివారల ఉద్యమ నిర్మాత , మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతి సభ జరిగింది. గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో అజీజ్ పాషాతో పాటు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్, గీత పనివారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, అయిప్సో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిఎల్, గీత పనివారల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి నాయకులు బొమ్మగాని నాగభూషణం తదితరులు హాజరయ్యారు. తొలుత ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరగిన సభలో అజీజ్ పాషా మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ సామాజిక కూర్పుపై ఆలోచన చేసి, తన అభిప్రాయాన్ని విశ్లేషణాత్మకంగా వివరించి ఒప్పించిన వ్యక్తి ధర్మభిక్షం అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన కాకినాడ రాష్ట్ర మహాసభలో పార్టీలో సామాజిక కూర్పుపై ధర్మభిక్షం చైతన్యవంతమైన ప్రసంగం చేశారని గుర్తు చేశారు. బొమ్మగాని ధర్మభిక్షం ప్రోత్సహంతోనే తాను కమ్యూనిస్టుగా మారినట్లు వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలలో ఆయన శిష్యులు ఉన్నారన్నారు. అజాతశత్రువు ధర్మభిక్షం అన్నారు. ఒక అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్మభిక్షంను పార్టీ నాయకత్వం పంపిన విషయాన్ని గుర్తు చేశారు.

ట్యాంక్ ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటుకు కృషి: చాడ వెంకట్ రెడ్డి

ట్యాంక్ బండ్ పై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలో 50 ఎకరాల స్థలంలో తెలంగాణ రైతాంగ పోరాట స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని చాడ వెంకట్ రెడ్డి కోరారు. పదవులకు వన్నెతెచ్చిన నేత ధర్మభిక్షం అన్నారు. గీత పనివారాల సంఘాన్ని దేశవ్యాప్తంగా విస్తరించారని గుర్తు చేశారు. హైదరాబాద్ లో సభలు నిర్వహిస్తే వేలాదిమంది కార్మికులు తరలివచ్చే వరన్నారు. గీత కార్మికులకు నేటికీ ఆయన సాధించిన హక్కులే అమలవుతున్నాయని తెలిపారు. ఏదైనా పట్టుబడితే సాధించే వరకు వదిలే వారు కాదన్నారు. విద్యార్థి నాయకునిగా, కార్మిక నాయకునిగా అనేక రంగాలలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. దోపిడి రహిత సమాజం కోసం కృషి చేశారన్నారు. ధర్మభిక్షం ఆయాలను సాధించేందుకు కృషి చేద్దామని చాడ వెంకట్ రెడ్డి అన్నారు.

బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ.... విద్యార్థి నాయకునిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ధర్మభిక్షం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులుగా, ఎంఎల్ ఏ, ఎంపిగా, కార్మిక నాయకునిగా అనేక రంగాలలో సేవలు అందించారని కొనియాడారు. ఈ సభలో గీత పనివారల యువజన సంఘం కన్వీనర్ మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, ఐఎల్ నాయకులు రామ్మూర్తి, ఉపాధ్యాయ సంఘం నాయకులు కోటి రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# హిందువులపై రోజు రోజుకు పెరుగుతున్న దాడులు : భజరంగ్ దళ్

- ఏప్రిల్ 23న వీర హనుమాన్ విజయ యాత్ర - హిందూ శక్తి ప్రదర్శన యాత్రలో లక్షలాదిగా పాల్గొనాలని పిలుపు - రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువుకు హనుమాన్ జయంతి ఆహ్వానం - చెంగిచెర్లలో ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన బాధితులపైనే కేసులు నమోదు చేయడం అప్రజాస్వామ్యం
- దోషులను వదిలి నిందితులపై కేసులు పెడుతుంటే.. రజాకారుల పాలన గుర్తుకు వస్తోంది..!



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హిందువులపై దాడులు పెరిగిపోయాయని.. దాడులు, దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోము అని భజరంగ్ దళ్ హెచ్చరించింది. రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యం కల్పిస్తూ.. ముస్లిం సంతుష్టికరణకు పాల్పడుతున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని ఆందోళన వ్యక్తం చేసింది.మతమార్పిడి, లవ్ జిహాద్, దేవాలయాల భూముల కబ్జా, గోహత్య వంటి అనేక హిందూ వ్యతిరేక కార్యక్రమాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేసింది. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బజరంగ్ దళ్ విలేకరుల సమావేశం నిర్వహించింది. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ గారు, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ శివరాములు గారు మాట్లాడారు. అంతకుముందు హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర వాల్ పోస్టర్, కరపత్రం ఆవిష్కరించారు. ఏప్రిల్ 23న భాగ్యనగర్ లో భారీ ఎత్తున హనుమాన్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీలో దాదాపు మూడు లక్షల మంది బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొని హిందూ శక్తి ప్రదర్శన నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు నగరంలోని హిందువులంతా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి హిందువు హనుమాన్ జయంతి మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించారు.

ఇటీవల కాలంలో భాగ్యనగర్ తో పాటు, రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో హిందువులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాడులను అడ్డుకొని తగిన రీతిలో జవాబు చెప్పేందుకు బజరంగ్ దళ్ సిద్ధంగా ఉందన్నారు. భాగ్యనగరం శివారు ప్రాంతంలోని చెంగిచెర్ల పిట్టల బస్తీలో గిరిజనులపై ముస్లిం మూకల దాడిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన బాధితులపైనే పోలీసులు దాడి చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చీకటి అధ్యయనం అన్నారు. అన్ని మతాలకు సమానమని చెప్పుకునే భాగ్యనగరం నడిబొట్టున చంటి బిడ్డను ఎత్తుకున్న యువకుడి పై జిహాదీ మూకలు దాడికి దిగడం అమానవీయ చర్య అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పోలీసులు స్పందించకపోవడం చూస్తుంటే, తెలంగాణలో రాజాకార్ల రాజ్యం ప్రారంభమైందని రుజువు అవుతుందన్నారు. నగరం మొత్తం సీసీ కెమెరాలతో నింపేసి, చీమచిటుక్కుమన్నా నిందితులను, దోషులను కఠినంగా శిక్షిస్తామని చెప్పే పోలీసులు.. చార్మినార్ దగ్గర జరిగిన ఘటన, చెంగిచెర్ల ఘటనల పై ఇంకా నిందితులపై కేసులు నమోదు చేయకపోవడం హిందూ వ్యతిరేక చర్యా అని బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

హిందువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కొన్ని శక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని.. వాటికి తగిన రీతిలో జవాబు చెప్పేందుకు హిందూ సమాజం సిద్ధంగా ఉండాలని వారు సూచించారు. హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అయోధ్యలో భవ్యమైన రామ మందిరం నిర్మించుకున్నామని.. ఇక నేడు రామరాజ్యం కోసం హిందూ సమాజం సంఘటితం కావలసిన అవసరం ఆసన్నమైందని పేర్కొన్నారు. సంఘటితమైతేనే హిందూ వ్యతిరేక శక్తులు తోక ముడుస్తాయని, లేదంటే వారి ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతాయని పేర్కొన్నారు. బజరంగ్దళ్ చేపట్టే వీర హనుమాన్ విజయ యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొని హిందూ శక్తిని ప్రదర్శిద్దామని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో

విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్ గారు, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి గారు, భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి వీరేశలింగం , బజరంగ్దళ్ నాయకులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్త శ్రీధర్ రావు కుమారుడి

# జన్మదిన వేడుకల్లో కర్ణాటక డిప్యూటీ సిఎం

- బెంగుళూరులో అట్టహాసంగా అభిశ్రీ సత్యం జన్మదిన వేడుకలు
- వేడుకలకు దానం నాగేందర్, మల్లు రవి, చంద్రబోస్, అజాహరుద్దీన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: టెలికామ్ ఇన్ఫ్రా సంస్థను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న హైదరాబాద్ జూబ్లిహిల్స్ కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సుప్రసిద్ధ టెలికాం వ్యాపారవేత్తగా పేరు గడించిన వాల్గో ఇన్ఫ్రా సీఈఓ నెంబర్ వన్ శ్రీధర్ రావు తన కుమారుడి ఆరవ జన్మదిన వేడుకలను బెంగుళూరులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె. శివకుమార్ హజరై అభిశ్రీ సత్యంను ఆశీర్వదించారు.

తెలంగాణకు చెందిన తెలంగాణ నుంచి ఎమ్మెల్యే దానం నాగేందర్, రాంచంద్ర నాయక్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లు రవి వేడుకలలో పాలుపంచుకున్నారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తన ప్రభావాన్ని చూపడమే కాకుండా, సొంత రాష్ట్రమైన తెలంగాణతో పాటు కర్ణాటకకు పెట్టుబడులు వచ్చే విధంగా విశేష కృషి చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు బెంగుళూరు ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు మల్లేశ్వరంలో తన నూతన గృహప్రవేశానికి అంకురార్పణ చేశారు. తన నూతన గృహంలో కుమారుడి అభిశ్రీ సత్యం పుట్టినరోజు వేడుకలను కళ్లు బైర్లు చిమ్మేలా నిర్వహించారు. తన కుమారుడి జన్మదిన వేడుకలకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ హజరై నంబర్ వన్ శ్రీధర్ రావు కుమారుడు అభిశ్రీ సత్యంను ఆశీర్వదించారు. అస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ హజరై అభిశ్రీ సత్యం జన్మదిన సంధర్బంగా అధ్భుతమైన పాటను రచించారు. ఈ పాటను సింగర్ ధనుంజయ్ పాడారు. ప్రముఖ సింగర్ అనూప్ శంకర్, మోహన్ భోగరాజు తన పాటలతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక మంత్రి ఎం.బి పాటిల్, అగ్రికల్చర్ మంత్రి సల్వారాజు, ఎమ్మెల్యేలు మధు బంగారప్ప, రిజన్ ఆష్రఫ్, రవి శంకర్, స్పీకర్ యు.టి ఖాదర్, మాజీ క్రికెట్ అజహరొద్దీన్, ఎమ్మెల్యే రవి కుమార్ గౌడ్, కెపిసిసి వర్కింగ్ అధ్యక్షుడు సలీం అహ్మద్, ఎమ్మెల్యే గంగారవి, దేశవ్యాప్తంగా ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. టాలీవుడ్, కోలీవుడ్ నుంచి మ్యూజిక్ బ్యాండాలు తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాయి.

## ఓల్డేజ్ హెూంలో గజల్ కచేరి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బంక్‌మెన్ వాసవి ఓల్డేజ్ హోమ్ ట్రస్టు కుటీర్ లో గజల్ గాయని డా.కే.స్వరూప చే గజల్ గానలహరి నిర్వహించారు. దయా హాస్పటల్స్,శృతిలయ మ్యూజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంజరిగింది.డా.యు.వీ.వీ.పద్మజ(ఛైర్మెన్,దయా హాస్సటల్) ,పీవీరమణయ్య(ఓల్డేజ్ హోం,అధ్యక్షులు)పాల్గొని గజల్ గాయని డా.కే.స్వరూను అభినందించారు.

## సికింద్రాబాద్ ఎం.పి. ఎన్నికల ప్రచార బాధ్యతలు స్వీకరించిన రామేశ్వర్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి. అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచార బాధ్యతలు ఆయన తనయుడు రామేశ్వర్ గౌడ్ తీసుకున్నారు. తన తండ్రి తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను తనకు అప్పగించడం నాకు ఇంకా పెద్ద బాధ్యత పెరిగిందన్నారు. రామేశ్వర్ గౌడ్. ఈ ఎన్నికల్లో తన తండ్రిని గెలిపించుకునేందుకు ఏడు నియోజకవర్గాల ప్రజానీకానితో పాటు రాజకీయ పార్టీల నేతల మద్దతు కోరుతూ ప్రచారాన్ని కొనసాగిస్తామని రామేశ్వర్ గౌడ్ తెలిపారు.

## టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో

# ఘనంగా దావత్ -ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా టి.ఎన్.జి.ఓ.యూనియన్ అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని గృహకల్ప కార్యాలయంలో బుధవారం దావత్-ఏ-ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ విందులో జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ అధ్యక్షులు,సెక్రెటరిలు,ప్రాథమిక సభ్యులు,మహిళా ఉద్యోగిణులు, కుటుంబ సభ్యులు,స్నేహితులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ సందర్భంగా చక్కని విందు భోజనంను ఏర్పాటు చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,ఏమ్మెల్యేలు ,ఏమ్మెల్సీలు,రాష్ట్ర ఉద్యోగుల ఆరోగ్యం,సంపదకోసం మౌలానా మహ్మద్ రియాజుద్దీన్ నక్షాబందీ,మౌలానా మహ్మద్ ఖలీముద్దీన్‌లతో ప్రత్యేకంగా నమాజ్-ఏ-మగ్రిబ్ నిర్వహించి,ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ క్యాన్సర్ ఆసుపత్రిలో,దేవాలయాల్లో భోజనంను ఏర్పాటు చేయడం,అనాధ ఆశ్రమంలో అవసరమైన




సరకులు అందజేయడం,రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడంలో తన తల్లిదండ్రుల ఆశీర్వాదం,కుటుంబ సభ్యులు సహకారం, యూనియన్ బృందం మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు కిషన్, ఏలూరి శ్రీనివాస్,సత్యనారాయణ, మారం జగదీశ్వర్,కె.వెంకట్, కొండల్‌రెడ్డి,శైలజ తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవలను ఆశీర్వదించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



హైదరాబాద్,మేజర్‌న్యూస్ :వివాహం ప్రతి మనిషి జీవితంలో ఒక ఆనిర్వచనీయమని, మూడుముళ్ల బంధం.. ఏడుతరాల అనుబంధంతో ఒకటైన ఈ అనురాగ బంధం ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కుమారుడి వివాహానికి టిపిసిసి రాష్ట ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### పలు శుభకార్యాలకు మేయర్‌కు ఆహ్వానాల వెల్లువ



హైదరాబాద్,మేజర్‌న్యూస్ : గీతాంజలి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ బౌరంపేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ గాయత్రి బోర్లగడ్డ, వెస్ట్ మారేడ్ పల్లి బ్రాంచ్ ప్రిన్సిపల్, నారి సేన ఫౌండర్ వేద బుధవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి అధ్వర్యంలో నిర్వహించే నారి శక్తి సెలబ్రేటింగ్ ఉమెన్ హుడ్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ వర్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సరోవర స్టేట్ హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హజరు కాగలరని నిర్వాహకులు మురళి కృష్ణ, కిషోర్ లు ఆహ్వానించారు.

## ఘనంగా విశ్వకర్మ ఐక్య సంఘం నాయకుడు బ్రహ్మాచారి మనుమడి డోలారోహణ కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతోజు బ్రహ్మాచారి మనుమడు శౌర్య డోలారోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అద్యక్షులు ఎర్రోజు బిక్షపతి, బిసి కుల సంఘాల ఛైర్మన్ కుందారం గణేష్ చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లంగాచారి, గౌరవాధ్యక్షులు తల్లోజు చెన్నయాచారి, మహిళా అధ్యక్షురాలు సిద్దాంతం శ్యామల, ఇంద్రాల అశ్విని, కూచంగారి సుజాత, మేడోజు ఉమారాణి, గంగాభవాని, రాష్ట్ర కోశాధికారి ఎర్రోజు రవి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు భాషపల్లి రమేష్‌చారి, శృంగారపు వెంకటేశ్వర్లు, తౌడోజు శైలేందర్‌చారి, దిగోజు నరసింహచారి, భీష్మచారి, నాంపల్లి సోమచారి, బ్రహ్మాచారి, ఫడాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# 2030 నాటికి మానవ మేధస్సుతో సరిపోలే కృత్రిమ మేధస్సు

## గీతం కార్యశాలలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గత





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి,: రానున్న ఐదారేళ్లలో,బహుశా 2030 నాటికి మానవ మేధస్సుతో కృత్రిమ మేధ (ఏఐ) సరిపోలుతుం దని, ప్రస్తుతం అది మనం నిర్దేశించిన పని చేయడానికే పరిమితమైందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఏఐలో ప్రఖ్యాత నిపుణుడు డాక్టర్ సిబా ఉద్గత అంచనా వేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధ,లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ కార్యశాల ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ సాధించడానికి సాధారణ జ్ఞానంతో కూడిన కృత్రిమ మేధ నమూనాలను అభివృద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సమాచార (డేటా) సేకరణలో గోప్యత, భద్రత, న్యాయబద్ధతల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, బాధ్యతాయుత మైన కృత్రిమ మేధ అభివృద్ధి ఆవశ్యకతను ప్రొఫెసర్ ఉద్గత నొక్కి చెప్పారు. కృత్రిమ మేధలో శోధించేవారు,తాము కనుగొన్నది సమాజంపై చూపే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సమస్యను గుర్తించి, దానిని నిర్వచించి, అందుకు తగ్గ పరిష్కారాలను చూపాలని విద్యార్థులను ప్రోత్సహించారు. భారతీయ నిపుణులు సమస్యకు పరిష్కారం కనుగొనడంలో దిట్ట అయినా, దానిని గుర్తించి, నిర్వచించడంలో వెనుకబడినట్టు డాక్టర్ ఉద్గత చెప్పారు. వేగంగా మారుతున్న కృత్రిమ మేధ రంగంలో పునఃనైపుణ్యం పొందం, నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ఆవశ్యకతను జియో ప్లాట్ఫారం ప్రిన్సిపల్ డేసెంటిస్ట్ డాక్టర్ ఆకాంక్ష కునూర్ నొక్కి చెప్పారు. ఈ రంగంలో రాణించాలంటే, పరిశ్రమ భాగస్వామ్యంతో నిరంతర అభ్యాసంతోపాటు ఇతరులతో కలిసి పనిచేయాలని సూచించారు. ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ రాధికా మామిడి, ఆవిష్కరణల సాకారంలో యువత పాత్రను నొక్కి చెప్పారు. భవిష్యత్తు కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. వర్చువల్ సభాధ్యక్షత వహించిన గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ మాట్లాడుతూ, గణితం, కృత్రిమమేధ పరిశోధనలో కొత్త మార్గాలను అన్వేషించాలని, ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాదాపు 150 మంది పాల్గొన్న ఈ వర్క్ షాప్, కృత్రిమ మేధ, పెద్ద భాషా నమూనాల లో తాజా పురోగతులపై చర్చ, పరస్పర సహకారానికి వేదికగా నిలిచింది. కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ మోతహర్ రెజా, సమన్వయకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కృష్ణ, కుమ్మరి తదితరులు ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# వారి మెజారిటీతో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

## బొల్లేపల్లి సీతారామరాజు జిల్లా అధికార ప్రతినిధి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశమంతా నమో మోడీ అంటూ మూడోసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు అన్నారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం లో ఎన్నో ఏళ్లుగా విశిష్టమైన సేవలు అందిస్తున్న విశ్వేశ్వర్ రెడ్డి మంచి పేరు ఉందని అన్నారు. రాత్రికి రాత్రి పార్టీ మారి టికెట్ తెచ్చుకున్న రంజిత్ రెడ్డి గారికి డిపాజిట్ కూడా రాదని ఎద్దేవా చేసినారు.ఎన్నో ఏళ్ల కల భారతదేశానికి శ్రీరామ మందిరం నిర్మాణం మోడీ తోనే సాధ్యమైందని ఆయన తెలిపారు. కాశ్మీర్ లాంటి అంశాలు కూడా మోడీతోనే సాధ్యపడుద్దని తెలియజేశారు. ప్రజలంతా మరొకసారి మోడీ ప్రధానమంత్రి కావాలని కలలు కంటున్నారని తెలియజేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని సీతారామరాజు స్పష్టం చేశారు.

# వైభవంగా శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ఠ



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి , గోదా దేవి సమేత శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక, విమాన శిఖర ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు-సుజాత, రాజమౌళి- సువర్ణ,దాసరి గోపి, పూర్ణచందర్ రావు,సత్యనారాయణ, ఆచార్యులు మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ ముదిరాజు, శ్రీనివాస్,శివ,నరేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో జర్నలిస్టులపై పోలీసుల దాడులను ఖండిస్తున్నాం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఢిల్లీలో ఫోటోజర్నలిస్టుల పై పోలీసుల దాడులను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం దాడులకు బాధ్యులైన పోలీసు ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో ఉన్న ఫోటోజర్నలిస్టులపై దాడులు పత్రికా స్వేచ్ఛ పై దాడులే అని తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనుమళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి లు తెలిపారు. రాజకీయ నిరసనలను కవర్ చేయడం రిపోర్టర్లు మరియు ఫోటో జర్నలిస్టుల పని అని, తమ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఢిల్లీ విధుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు చేస్తున్న ప్రజా నిరసనలను ఫోటో జర్నలిస్టులు కవర్ చేస్తుండగా ఢిల్లీ పోలీసులు అకారణంగా వారిపై అత్యంత భయానక రీతిలో క్రూరమైన దాడులు చేసి తీవ్రంగా గాయపరచడం అమానుషం అని దీనిని తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఫోటోజర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల క్రూరమైన దాడులను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం బషీర్ బాగ్, దేశద్ధారక భవన్ వద్ద బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఢిల్లీ పోలీసుల క్రూరత్వం నశించాలి ... జర్నలిస్టులపై దాడులు నివారించాలి... మీడియాపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడులేనని, గాయపడ్డ ఫోటోజర్నలిస్టులకు న్యాయం చేయాలనీ, ఢిల్లీ పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు, ఫోటోజర్నలిస్టులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా అనుమళ్ల గంగాధర్ మాట్లాడుతూ ... ఢిల్లీ సీనియర్ పోలీసు అధికారులు కొంతమంది ఫోటో జర్నలిస్టులను వారి గొంతుతో పట్టుకుని మరియు ఇతరులను భయంకరమైన పరిణామాలతో బెదిరించడం ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అనుబంధ వర్కింగ్ న్యూస్ కెమెరామెన్స్ అసోసియేషన్ విడుదల చేసిన ఫోటోగ్రాఫలలో పోలీసుల క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. నిరసనలు తెలిపే చోట చట్టవిరుద్ధమైన మరియు రాజకీయ ప్రేరేపిత పరిమితులను పోలీసులు విధించడం ఏమిటని అయన ప్రశ్నించారు. కె.ఎన్. హరి మాట్లాడుతూ జర్నలిస్టుగా పని చేయడం నేడు దేశంలో ప్రమాదకరంగా మారిందని, పబ్లిక్ డొమైన్లో సమాచారాన్ని తీసుకురావడానికి జర్నలిస్టులు తమ జీవితాలను కూడా పణంగా పెడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజాస్వామ్యం బతకాలంటే పాత్రికేయ స్వేచ్ఛను రక్షించడం అత్యంత అవసరం అని, పాలక వర్గాలు ఉదాసీనత వహించకుండా జర్నలిస్టులకు దాడులు లేదా ప్రాణహాని భయం లేకుండా సురక్షితమైన వాతావరణంలో పని చేసే వీలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పోలీసుల దాడిలో ఇండియా టుడే ఫోటోజర్నలిస్టు అరుణ్ ఠాకూర్ మెడపై, గొంతులో గాయాలయ్యాయని, హిందుస్థాన్ ఫోటోజర్నలిస్టు సల్మాన్ అలీ కి మోచేయి విరిగిందని, ఫోటో జర్నలిస్టులపై ఏ రూపంలోనైనా దాడి చేయడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత ఫోటో జర్నలిస్టులకు న్యాయం చేయాలి, దాడులకు పాల్పడ్డ పోలీసుల ఉన్నతాధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి చట్టపరమైన కఠిన చెర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేసారు. ఈ ప్రదర్శనలో సంఘం కోశాధికారి కె. అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు నక్క శ్రీనివాస్, ఎండి. అలీముద్దీన్ నేతలు జి. బాలస్వామి, సయ్యిద్ మజార్, ఈ. జనార్ధన్ రెడ్డి, రామకృష్ణ, పిప్పళ్ల వెంకటేష్, సురేష్ రెడ్డి, ఈ. నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధే బీజేపీ లక్ష్యం

## - కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి





హైదరాబాద్,మేజర్ న్యూస్: మహిళలు అభివృద్ధి చెందాలన్నదే బీజేపీ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి తెలిపారు. వికారాబాద్ లోని ఓల్డ్ గుంజ్ ప్రాంతంలో ఉన్న రుద్రమదేవి సంస్థలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటే ఫ్యామిలీ బలంగా ఉంటుందన్నారు. పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ముద్రా పథకం ద్వారా మహిళలకు రుణాలు ఇస్తున్నారన్నారు. వృత్తి నైపుణ్యంలో శిక్షణ కూడా ఇస్తున్నట్లు చెప్పారు.ప్రజలకు మేలు జరగాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వికారాబాద్ శాటిలైట్ టౌన్ అనే మాట ఎన్నో ఏళ్లుగా వినిపిస్తున్న మాట అన్నారు. దీని కోసం ఇప్పటికే ప్రపోజల్ కూడా పెట్టారన్నారు. ఇది నిజం కావాలంటే అభివృద్ధి ఒకవైపు, కనెక్టివిటీ ఇంకోవైపు జరగాలన్నారు. అప్పుడు ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని చెప్పారు. ఈ వృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. రూ. 20,60,652 ,అమెరికా డాలర్లు410 -యూకే పౌండ్స్ 10 ఆదాయము భక్తుల ద్వారా స్వామికి చేకూరినట్లు వెల్లడించారు.ఇట్టి లెక్కింపు కార్యక్రమము కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాస శర్మ, పి మాణిక్ ప్రభు సీనియర్ అసిస్టెంట్ రంగారెడ్డి జిల్లా వారి పర్యవేక్షణలో చేపట్టారు. లెక్కింపు కార్యక్రమాని ఆలయ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్ గౌడ్ శ్రీ మేక సురేందర్ రెడ్డి, నారగొని శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధుసూదన్ సాగర్, చీర తిరుమలేష్, గోగిరెడ్డి అంజిరెడ్డి, మేకల యాదగిరి, బిల్లకంటి కిరణ్ కుమార్ ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పర్యవేక్షించారు.



# బడుగులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించండి

● సామాజిక సేవకులు డాక్టర్ వసంత రాయలుకు అవకాశం ఇవ్వండి ● బిఎస్‌పి రాష్ట్ర నాయకత్వానికి కుమ్మరి కులస్తుల ఐక్య వేదిక విజ్ఞప్తి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక, ఆర్థిక రంగాలతో పాటు రాజకీయంగా వెనుకబడ్డ బడుగులకు అన్ని పార్టీలు రాజకీయ ప్రధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని బహుజన వాదులు కోరుతున్నారు. ముఖ్యంగా సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు ఉన్న సామాజిక కార్యకర్తలను రాజకీయ పార్టీలు గుర్తించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. ముఖ్యంగా సామాజికంగా ,ఆర్ధికంగా, రాజకీయంగా వెనుకబడ్డ కుమ్మర కులస్తులకు రాజకీయ అవకాశం కల్పించాలని కుమ్మర కులస్థుల ఐక్య వేదిక నాయకులు కోరుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కుమ్మర కులస్తులకు రాజకీయ రంగంలో ఎలాంటి ప్రాతినిద్యం కల్పించలేదని, రాజకీయ రంగంలో కుమ్మరి కులస్థులు చాలా వెనుకబడిపోయారని, గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయిలో ఎలాంటి ప్రాతినిధ్యం ఇవ్వలేదని వారు వాపోతున్నారు. కుమ్మర్ల ఆర్ధికాభివృద్ధి కోసం రాజకీయ ప్రాధాన్యంతో పాటు అధికారంలో ఉన్న పాలక పార్టీలు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. సామాజిక సేవకులు డాక్టర్ వీర బోగ వసంత రాయలు గత కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తు, తమకు చేతనైనంతలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని కుమ్మర కులస్థుల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు దునుకు వేలాద్రి కోరారు. ఈ మేరకు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులను కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కుమ్మర్లకు ప్రాధాన్యం కల్పించాలని పలు నియోజకవర్గాల్లో అవకాశం కల్పించాలని కోరారు.

# మార్కెట్ తరలింపుతో వీధిన పడ్డ చిరు వ్యాపారులు

● ఫుట్ పాత్‌లపై వ్యాపారాలు వద్దంటున్న పోలీసులు ● జీవనోపాధి కోల్పోతున్నామంటూ వ్యాపారుల ఆవేదన ● మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి మొరపెట్టుకున్న వ్యాపారులు ● అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ● అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానన్న మల్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకొత్తపేట పండ్ల మార్కెట్ తరలింపుతో జీవనోపాది కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, మార్కెట్ తరలింపు అనంతరం పాత మార్కెట్ సమీపంలోని ఫుట్ పాత్‌లపై చిరు వ్యాపారం చేసుకుంటు పొట్ట పోసుకుంటున్నామని గత వారం రోజులుగా పోలీసులు తమ వ్యాపారాలు నడవకుండా ఖాళీ చేయిస్తున్నారని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 35 సంవత్సరాలుగా పండ్ల మార్కెట్ సమీపంలో పండ్ల వ్యాపారం చేసుకుంటున్నామని రెండేళ్ల క్రితం మార్కెట్‌ను తరలించగా సమీపంలోని ఫుట్ పాత్ పరిసర ప్రాంతాలను మార్కెట్‌గా చేసుకొని చిరు వ్యాపారం చేసుకుంటు పొట్ట పోసుకుంటున్నామని నేడు పోలీసులు తమను ఇక్కడ నుంచి ఖాళీ చేయిస్తున్నారని చిరు వ్యాపారులు ఆంధోళన వ్యక్తం చేశారు. దీంతో తమను ఆదుకోవాలంటు వ్యాపారులు బుధవారం రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి తమ గోడు వెళ్ల బోసుకున్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కొత్త పేట్ పండ్ల వ్యాపారం ముక్కలుగా చీలిపోయిందని, మరో వైపు పండ్లు పండించే రైతులు సరుకులు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మొత్తానికి చిరు వ్యాపారులు బాట సింగారం వెల్లలేక, కొత్తపేట్‌లో పండ్లు అమ్మ లేక కుటుంబ పోషణ భారంగా మారిందంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, 3 సంవత్సరాలుగా ట్రేడర్స్, రైతులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అని చిరు వ్యాపారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదికారులతో మాట్లాడి సమీప కాలనీ వాసులకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి వ్యాపారులకు హామీ ఇచ్చారు.

# నీటి పొదుపు పాటిద్దాం

## కాలనీల్లో సీడ్ ఎన్జీఓ అవగాహన సదస్సు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచ నీటి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా శాంతి కోసం నీరు అనే అంశంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం జైపురి కాలనీలో టౌన్ లెవల్ మహిళా సంఘం సభ్యులకు డివిజన్ 10 బి లో నాగోల్ వార్డులో మహిళలకు నీటి విలువలను తెలియజేస్తు నీటి పొదుపుపై అవగాహన కల్పించారు. సీడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ హయత్‌నగర్ సర్కిల్ బలరాం మాట్లాడుతూ ప్రతి మహిళ పొదుపుకు అనుసంధానముగా నీటి సంరక్షణ దాని పొదుపుకు కట్టుబడి నీరును వృధా చేయకుండా స్లం లెవల్ ఫెడరేషన్‌లో చర్చించడం జరగాలని చెప్పారు. కార్యక్రమానికి హాజరైన మేనేజర్ అర్చన మాట్లాడుతూ మహిళల పాత్ర నీటి పొదుపులో ప్రాముఖ్యత ను సంతరించుకుందని, నీటి సరఫరా సమయంలో పైపుల ద్వారా నీటి వృధాను అరికట్టాలని కోరారు. సీడ్ స్వచ్చంద సంస్థ ప్రతినిధి ఎస్. నాగబ్రహ్మాచారి మాట్లాడుతూ వర్షం నీరును భూగర్భ జలాలుగా మార్చుకొనేందుకు ప్రతి ఇంటిలో వాల్టా యాక్ట్ నిబంధనల ప్రకారం ఇంకుడు గుంత ఉండాలని, భవిష్యత్ తరాలకు నీటి కష్టాలు లేకుండా చేయాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని చెప్పారు. అనంతరం నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చే ం ు ు ం చా ం ు. కార్యక్రమంలో వాటర్ బోర్డు అధికారులు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ రాజు, మమతా, టి.యల్.ఎఫ్ లీడర్స్ నాగభూషణమ్మ, సీడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 29న ఎన్జీఓస్ కాలనీలో రేపేంది నాటిక ప్రదర్శన

కార్పొరేటర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన వనస్థలిపురం భక్త సమాజం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఎన్జీఓస్‌కాలనీలోని చంద్ర కళా వేదికపై రేపేంది నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. ఈ మేరకు నాటక ప్రదర్శన ఆహ్వాన పత్రికను బుధవారం స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, సిహెచ్‌విఆర్‌కె మూర్తి పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ఎంపీ సీటు కాంగ్రెస్‌దే!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ విజయం తథ్యమని ముషీరాబాద్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. అంజన్‌కుమార్ యాదవ్‌ను తన విజయానికి చేయూతనివ్వాలని దానం నాగేందర్ కోరారు. అంజన్‌ను ఆత్మీయంగా సత్కరించారు.



ఓయూ క్యాంపస్‌లోని నాన్‌టీచింగ్ హోం ఫంక్షన్ హాల్లో ముత్యం గీత, బాలరాజ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో జరిగిన సుప్రియ–శివనారాయణగౌడ్‌ల వివాహానికి ముసీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్ధదించారు **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



రక్తకన్నీరు నాగభూషణం అవార్డు గ్రహీత,బళ్ళారి రాఘవ అవార్డు గ్రహీ త, సహజనటుడు మాడుగుల కృష్ణమోహన్‌ను శ్రీశారద ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.నాగారం బాబురావు,డా.కొట్టే వెంకటేశ్వర్లు,ఎఫ్‌డీసీ చారి,ఓలేటి శ్రీనివాసాచార్యులు ఈ సత్కారంలో పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఘనంగా హోమియోపతి వైద్యులు డా. ఐ.యస్.మూర్తి స్మారక ఉపన్యాసం

## దేవ్స్ హోమియోపతి కళాశాల, హెచ్‌ఎమ్‌ఏటి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్. ఎం. ఎ.టి ) ప్రతి ఏటా మార్చ్ నెల లో నిర్వహించే డా. ఐ.యస్.మూర్తి స్మారక ప్రసంగం బుధవారం కీసర ప్రాంతంలోని దేవ్స్ హోమియోపతి మెడికల్ కాలేజ్ హస్పిటల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.హెచ్. ఎం. ఎ.టి. అధ్యక్షులు డా.కె.గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ... డా. ఐ.యస్ మూర్తి హోమియోపతి వైద్యానికి ముఖ్యంగా హెచ్. ఎం.ఎ .టిసంస్థ తరవున ఆయన అందించిన సేవల గురించి కొనియాడారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి.దుర్గాప్రసాద్ రావు తమ సంస్థ ద్వారా అందించే ఉచిత వైద్య సేవలు ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్య అతిధి , దేవ్స్ హోమియోపతి కళాశాల చైర్మన్ డా. సత్యదేవ్ మాట్లాడుతూ... దేవ్స్ హోమియో కళాశాల ప్రారంభం నుండి హెచ్. ఎం. ఎ .టి. వారు అందిస్తున్న సహకారంతో చాలా అభివృద్ధికి దోహద పడిందని కొనియాడారు. అనంతరం దేవ్స్ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీమతి విజయలక్ష్మి ( దేవి ) సత్యదేవ్ కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు.దేవ్స్ హోమియో కళాశాల ప్రిన్సిపాల్ డా.మర్రి రాంరెడ్డి మరియు వైస్ ప్రిన్సిపాల్ డా.టి.మురళి నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.సీనియర్ హోమియో వైద్యురాలు , డా. ఐ. యస్.మూర్తి కుమార్తె డా. హేమ ప్రభ ప్రతి సంవత్సరం హెచ్ .ఎం.ఎ.టి ద్వారా స్పాన్సర్ చేస్తున్న ఈ కార్యక్రమంలో గైనెక్ మరియు ప్రసూతి సమస్యల గురించి దేవ్స్ కళాశాల టీచింగ్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్.డా. జి.మాధవి , డా.మానస మరియు డా. సి.యల్ మోడి చారిటబుల్ హోమియో డిస్పెన్సరీ కసల్టంట్ ( హెచ్. ఎం . ఎ.టి ) డా.హర్షిత వూరే ప్రసంగించారు. డా.వేణుగోపాల్ గౌరి ముగింపు వాక్యాలతో సమాహారం చేశారు. హెచ్. ఎం. ఎ.టి తరవున దేవ్స్ కాలేజ్ ఫ్యాకల్టీ తో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దేవ్స్ కాలేజ్ మహిళా వైద్యులను సత్కరించారు. దేవ్స్ కాలేజ్ యాజమాన్యం తరవున హెచ్. ఎం. ఎ.టి. సభ్యులను అందరినీ సత్కరించారు.ఈ కార్యక్రమానికి హెచ్. ఎం. ఎ.టి. గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , టెక్నికల్ అడ్వైసర్ డా.సి.వి.స్వామి , స్పాన్సర్ డా.హేమ ప్రభ, ఉపాధ్యక్షులు డా. మాణిక్ ప్రభు, డా.గౌతం , డా.శ్వాఎతి , దేవ్స్ కళాశాల ఫ్యాకల్టీ , ఇంటర్నిలతో పాటు నగరానికి చెందిన ఇతర హోమియో వైద్యులు పాల్గొన్నారు. డా. చాముండేశ్వరి , డా.ధ్రువ్ వ్యాఖ్యానం చేయగా డా.గౌతం వందన సమర్పణ చేశారు.

# ఏడేండ్లు ఏం చేశామో గడపగడపకు తెలిపేందుకే ప్రజా ఆశీర్వాద యాత్ర

**- 28న శంషాబాద్‌లోని నర్కుడ గ్రామంలో గల శ్రీ సీతా రామచంద్రస్వామి క్షేత్రం అమ్మపల్లి గుడి వద్ద ప్రారంభం**


**- చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోనూ యాత్ర**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని,అందుకే ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం అజీజ్ నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజా ఆశీర్వాద యాత్ర ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందన్నారు. గురువారం 28వ తేదీ ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. శంషాబాద్ అమ్మపల్లి దేవాలయం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని, ప్రతిరోజు 10 నుంచి 20 గ్రామాలను తిరుగుతూ ప్రజలు చైతన్యవంతులు చేయడం జరుగుతుందన్నారు.నాలుగు నియోజవర్గంలో యాత్ర కొనసాగుతుందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ ఏడు ఏండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గడప గడపకు తెలిసేవిధంగా చేయడం కోసమే ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించడం జరుగుతోందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వం అని దీనికి ప్రతి ఒక్కరూ సైనిక శక్తిగా మారి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని పలు సూచనాలు చేశారు.లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజలకు ఒరిగింది లేదన్నారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.మోదీ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ వెళ్ళి వివరించాలని తెలిపారు.గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు.పది సంవత్సరాలలో బీఆర్ఎస్ తెలంగాణను అప్పులపాలు చేయగా,అధికారం కోసం కాంగ్రెస్ వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేసే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఈత బోధ చేశారు.ఈ సమావేశంలో రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జ్ఞానేశ్వర్, యువ నాయకుడు వైభవ్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పరమేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ వెంకట్ రెడ్డి, బీజేవైఎం నాయకుడు శ్రీకాంత్, రవి యాదవ్, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సినీపోలిస్ ఇండియా దేవాంగ్ సంపత్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి



హైదరాబాద్, మేజర్ న్యూస్; భారతదేశంలో మొట్టమొదటి అంతర్జాతీయ సినిమా ఎగ్జిబిటర్, దేశంలోని ప్రముఖ మల్టీప్లెక్స్ చైన్ అయిన సినీపోలిస్ ఇండియా, మిస్టర్ దేవాంగ్ సంపత్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తున్నట్లు ప్రకటించారు. గతంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేసిన సంపత్, వినోదం, రిటైల్ పరిశ్రమలలో రెండు దశాబ్దాల అమూల్యమైన అనుభవాన్ని తన కొత్త స్థానానికి తీసుకువచ్చారు.

మిస్టర్ దేవాంగ్ సంపత్ 14 సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పటి నుండి సినీపోలిస్ ఇండియాలో అంతర్భాగంగా ఉన్నారు. తన పదవీకాలం మొత్తం, అతను అసాధారణమైన నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించాడు, కంపెనీ అభివృద్ధి మరియు విజయాన్ని నడిపించాడు.భారతీయ వినియోగదారుల యొక్క అభివృద్ధి చెందుతున్న డిమాండ్లు మరియు రిటైల్ పరిశ్రమపై వాటి ప్రభావం గురించి దేవాంగ్ యొక్క లోతైన అవగాహన సినీపోలిస్ యొక్క వ్యూహాత్మక దిశను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

సినిపోలిస్ ఇండియాలో మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం నాకు నిజంగా గౌరవంగా భావిస్తున్నాను. మా కస్టమర్‌లు మరియు వాటాదారుల అంచనాలను అధిగమించేందుకు మేము ప్రయత్నిస్తున్నందున, మా శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు వృద్ధిని కొనసాగించడానికి నేను ఎదురుచూస్తున్నాను. దేవాంగ్ సంపత్ అన్నారు.సినిపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందినందుకు దేవాంగ్‌ని నేను అభినందించాలనుకుంటున్నాను. సినీపోలిస్ గ్లోబల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మిగ్యుల్ మియర్ అన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా గడపగడపకు ప్రచారం





హైదరాబాద్, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి సంగీతా రెడ్డి బుధవారం శంషాబాద్ లోని ముచ్చింతల్ ఏరియాలో ప్రచారం చేశారు. ఈ ప్రాంతంలోని గడపగడపకు వెళ్లారు. ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించారు. వీధులలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీకి ఓటు వేయమని అభ్యర్థించారు. ఇవి లోక్‌సభ ఎన్నికలు అని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కొండా విశ్వేశ్వర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ గడపగడపకు ప్రచారంలో స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. వీధులలోని మహిళలు ఆమెతో పాటు అడుగులో అడుగు వేశారు. జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సనోఫీ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

**(ఎస్‌ఎచ్‌ఐపిఎల్) వ్యాక్సిన్ బ్రాండ్లను పంపిణీ చేస్తునట్టు ప్రకటించిన డా.రెడ్డీస్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : సనోఫీ ఫీ హెల్త్కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఎచ్ఐపిఎల్) వ్యాక్సిన్ బ్రాండ్లను పంపిణీ చేస్తునట్టు డా.రెడ్డీ స్ ప్రకటించింది, దీని ప్రకారం సనోఫీ యొక్క విశ్వసనీయమైన పీడియాట్రిక్ అడల్ట్ వ్యాక్సిన్ బ్రాండ్ల హెక్సాక్సీ, పెంటాక్సిం, టెట్రాక్సిం ,మెనాక్ట్రా,ఫ్లుక్వాడ్రి, అడిసెల్,అవాక్సిమి లను ప్రోత్సహించడానికి పంపిణీ చేయడానికి డాక్టర్ రెడ్డీస్కు ప్రత్యేక హక్కులు ఉంటాయని, డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా ఎమర్జింగ్ మార్కెట్స్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.వి.రమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హెల్త్కేర్ నిపుణులతో భాగస్వామ్యం విస్తరించడానికి, భారతదేశంలో సనోఫీ యొక్క ,విశ్వసనీయమైన వ్యాక్సిన్ బ్రాండ్లను విస్తృతంగా యాక్సెస్ చేయడంలో సహాయపడటానికి ప్రమోషన్ పంపిణీలో మా బలాన్ని ఉపయోగించుకునే అవకాశం లభించినం దుకు మేము సంతోషిస్తున్నాం అన్నారు. పోర్ట్ఫోలియో ఇప్పుడు టీకా విభాగంలో డాక్టర్ రెడ్డీస్కు బలమైన ఉనికిని అందిస్తుంది, భారతదేశంలోని వ్యాక్సిన్ ప్లేయర్ లలో రెండవ స్థానానికి మమ్మల్ని ముందుకు తీసుకువెళు తుంది. ప్రతి ఉత్పత్తి, భాగస్వామ్యం ద్వారా, 2030 నాటికి 1.5 బిలియన్ల రోగులకు సేవ చేయడం మా లక్ష్యం అని స్పష్టం చేశారు.

# ఉచిత కృత్రిమ అవయవ పరికరాలను వికలాంగులకు పంపిణీ చేసిన నారాయణ సేవా సంస్థాన్ సంస్థ ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః సుల్తాన్‌బజార్ ఇసామియాబజార్‌లోని నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో బుధవారం వికలాంగులకు ఉచిత కృత్రిమ అవయవ పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రంలోగల కంప్యూటర్ ప్రశిక్షణ కోర్సు గురించి మీడియా ప్రతినిధి రిధేష్ జాగిర్దార్,సంఘ సేవకురాలు పరమేశ్వరి శర్మ, ఆశోక్ కులకర్ణి,డైరెక్టర్ మహేంద్ర సింగ్ రావత్‌లు ప్రత్యేంకగా పలువురికి తగిన అవగాహన కల్పించారు.

# వన్నె తగ్గదు - ఆసక్తి తరగదు

- చేనేత వస్త్రాలు, హస్త కళలపై కాలనీల వాసుల మక్కువ
- వనస్థలిలో ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా





వనస్థలిపురం,మేజర్ న్యూస్ః పెరుగుతున్న సాంకేతికతకనుగుణంగా ఎన్ని బ్రాండెడ్ దుస్తులు వచ్చినా కూడా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హస్త కళలపై ఆసక్తి మక్కువ పెరుగుతుంది. ప్రజల అభిరుచులకు అనుగుణంగా చేనేత కార్మికుల చేతి నుంచి విభిన్న రకాలుగా చేనేత వస్త్రాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా చేనేత వస్త్రాలు, హస్త కళలు అందుబాటు ధరల్లో లభిస్తుండడంతో వాటిపై నానాటికి మక్కువ పెరుగుతుంది. అందులో భాగంగానే వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రోడ్డులోని వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కాలనీల వాసులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. కాలనీల వాసులు ఎగ్జిబిషన్ సెంటర్‌ను సందర్శించి తమకు ఇష్టమైన తమకు నిచ్చిన చేనేత వస్త్రాలతో పాటు హస్త కళలను ఎంపిక చేసుకొని కొనుగోలు చేస్తున్నారు. ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు అందుబాటులో ఉండడం మూలంగానే కాలనీల వాసుల నుంచి మంచి స్పందన వస్తుందని, ప్రజలు పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్‌ను సందర్శించి తమకిష్ట మైన వాటిని కొనుగోలు చేస్తున్నా రని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగా. దర్‌లు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాడ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర వస్తువులు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రతి ఒరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉండే ఎగ్జిబిషన్‌ను సందర్శించి చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు పని కల్పించే విధంగా చూడాలని వారు కోరారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన మేయర్ శాంతిగౌడ్, డిప్యూటి మేయర్ శ్రీనివాస్






జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బాలాజీనగర్ ఆర్‌టీసీ ప్రయాణ ప్రాంగణం, మార్కెట్‌రోడ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను నగర మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. వాహనచోదకులు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఈసందర్భంగా వారు తెలిపారు. జవహర్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు శారధ మనోధర్‌రెడ్డి, లావణ్యసతీష్‌గౌడ్, ప్రేమలశ్రీనివాస్, నాగరాణివెంకటేష్‌గౌడ్, పల్లపు రవి నాయకులు శిల్పి సత్యనారయణ,

## సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత పల్లా మాణిక్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గానికి చెందిన బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర నాయకుడు,హైదరాబాద్ జిల్లా మాజీ వ్యవసాయ శాఖ మాజీ డైరెక్టర్ పల్లా మాణిక్‌రావు,చేవెళ్ళ ఎం.పి. రంజీత్‌రెడ్డి సమక్షంలో సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా పల్లా మాణిక్‌రావు మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో పల్లా మాణిక్‌రావుకు ఎంతో అనుబంధం ఉండడం, చేవెళ్ళ ఎం.పి. రంజిత్‌రెడ్డి బి.ఆర్.ఎస్. పార్టీని విడిచిపెట్టి, తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నేపథ్యంలో రంజిత్‌రెడ్డికి ముఖ్య అనుచరుడుగా పేరుపొందిన పల్లా మాణిక్‌రావుకూడ రాజకీయాల్లో ఓనమాలు నేర్చిన కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి ఎం.పి. రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం పల్లా మాణిక్‌రావు మాట్లాడుతూ గతంలో బి.ఆర్.ఎస్. పార్టీ తరపున చేవెళ్ళ ఎం.పి. రంజిత్‌రెడ్డి ఉండడంతో,తానుసైతం ఆయన అడుగు జాడల్లో నడవడానికోసం కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి బి.ఆర్.ఎస్. పార్టీలో చేరడం జరిగిందని,ప్రస్తుతం ఎం.పి. రంజిత్‌రెడ్డి బి.ఆర్.ఎస్. పార్టీని వదిలిపెట్టి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో తానుకూడ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంవల్ల, గోషామహల్ నియోజకవర్గం ప్రజల సమస్యలను తీర్చడానికి వీలు లేకపోవడంవల్లనే, తాను బి.ఆర్.ఎస్. పార్టీని వదిలిపెట్టి,తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. అధికార పార్టీలో కొనసాగితే,స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ఎంతో వీలు కలుగుతుందన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ళ నియోజకవర్గంనుంచి రంజిత్‌రెడ్డి సుమారు లక్షకుపైగా భారీ మెజారిటీతో ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారని ఆయన జోస్యం పలికారు. హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల్లోకూడ కాంగ్రెస్ పార్టీకి గెలుపు దిశగా పయనిస్తుందన్నారు. తనను కాంగ్రెస్ పార్టీలో చేర్పించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన చేవెళ్ళ ఎం.పి. రంజిత్‌రెడ్డికి తాను ఎంతో రుణపడి ఉన్నానని,సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆయన జోస్యం పలికారు.

## పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయండి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పిల్లలను బాగా చదివించి, మంచి ప్రయోజకులను చేయాలని, చదువుతోనే కుటుంబ భవిష్యత్తు-సమాజంలో గుర్తింపు ఉంటుందని, బాగా చదివి సమాజంలో డాక్టర్లు, ఇంజనీర్లు,న్యాయవాదులుగా స్థిరపడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ప్యారడైజ్ ప్యాట్నీ,జూబ్లీహి ల్స్ చెక్‌పోస్ట్,ఆఫ్జల్‌గంజ్ ,సుల్తాన్‌బ జార్, మైత్రివనం, బల్కంపేట్ దేవాలయం, ఐ.ఎస్.సదన్, మలక్‌పేట్,చంద్రాయణ్‌గుట్ట,పెద్దమ్మ దేవాలయంవద్ద బిక్షాటన చేస్తున్న వీధి బాలలు,వారి తల్లులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి హైదాబాబాద్, కాచిగూడ,నింబోలిఅడ్డలోని జువైనల్ గర్ల్స్ హోమ్‌వద్ద ప్రత్యేక బస్సులో మహరాష్ట్రలోని షోలాపూర్ వారి స్వగ్రామాలకు తరలించే వాహనానికి జిల్లా కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. 19 మంది చిన్నారులు,ఆరుగురు తల్లి,సంరక్షకులను ప్రత్యేక బస్సులో సొంత రాష్ర మహరాష్ట్రకు పంపించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ బాలలు వారి తల్లులతో మాట్లాడుతూ పిల్లలతో బిక్షాటన చేయించకుండా వారిని బాగా చదివించాలని, చదువుతోనే సమాజంలో వారికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు,బాలికల హోమ సూపరింటెండెంట్ కృష్ణవేణి,బాల రక్ష భవన్ అధికారి సుమలత, జిల్లా బాలల పరిరక్షణ విభాగం యంత్రాంగం,పోలీస్, జువైనల్,గర్ల్స్ హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. (కాప్రా, మేజర్ న్యూస్)

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072